మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :331 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 01-05-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిల సత్తా



హైదరాబాద్, ఏప్రిల్ 30: తెలంగాణ పదో తరగతి ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం 2.30 గంటలకు విడుదల చేశారు. మొత్తం 5,07,107 ముంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో 4,96,374 విద్యార్థులు రెగ్యులర్, 10,733 మంది విద్యార్థులు ప్రైవేట్‌గా రాశారు. గతేడాది 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. తాజా ఫలితాల్లో 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రైవైటు కంటే ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అధిక ఉత్తీర్ణత సాధించాయి. 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. కేవలం 2 పాఠశాలల్లో సున్నా ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రైవేట్, రెగ్యులర్‌కు కలిపి మొత్తం పదో తరగతి ఫలితాల్లో 98.2 శాతం ఉత్తీర్ణత నమోదైంది. తాజా ఫలితాల్లో ఎప్పటి మాదిరిగానే బాలికలు సత్తా చాటారు. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా.. బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు కంటే బాలికలు దాదాపు 6.56 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఏప్రిల్ 15వ తేదీ నాటికి జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తికాగా.. మార్కుల ఆల్‌లైన్ ప్రక్రియ కూడా విద్యాశాఖ వేగవంతంగానే పూర్తి చేసింది. ఈ ఏడాది నుంచి పదో తరగతిలో గ్రేడ్ విధానాన్ని తొలగించిన అధికారులు తాజా ఫలితాల్లో విద్యార్థులందరికీ సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు, ఒక్కో సబ్జెక్టుకు గ్రేడ్లు కూడా ఇచ్చారు. అంతేకాకుండా మార్కుల మెమోలపై పాస్, ఫెయిల్ అని కూడా మెమోలపై విద్యాశాఖ వెల్లడించింది.



# కులగణన పై కేంద్రం కీలక నిర్ణయం

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలని నిర్ణయించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది. ఈ నిర్ణయం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దీర్ఘకాలిక దృష్టికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. మరోవైపు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిసారిగా కులగణనను శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్వహించింది. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్వేను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ కులగణన ద్వారా రాష్ట్రంలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారనే విషయం స్పష్టంగా తేలింది. ఈ డేటా ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచింది. రాహుల్ గాంధీ గత కొన్నేళ్లుగా కులగణన కోసం నిరంతరం పోరాటం చేశారు. విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఆయన దేశ విధానాలను ప్రభావితం చేయగలిగారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణన కోసం ఉద్యమాలు చేపట్టింది. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు దిల్లీలో ఆందోళనలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ పోరాటాల ఫలితంగా, కేంద్రం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడికి లొంగిపోయి కులగణన నిర్వహించేందుకు సిద్ధమైందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నిర్వహించిన కులగణనను ఇంతకాలం బీజేపీ అపహాస్యం చేసింది. అయితే, ఇప్పుడు 2లో

## హైదరాబాద్ సిటీలో భారీగా ఇన్స్పెక్టర్ల బదిలీలు




హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. 147 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, 42 పోలీస్ స్టేషన్లకు కొత్త ఇన్స్పెక్టర్లను నియామిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, పలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఇన్స్పెక్టర్లను బదిలీ చేశారు. ఈ క్రమంలోనే కొత్తవారిని కూడా నియామం చేశారు. కాగా, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రేవంత్ సర్కార్ భారీ స్థాయిలో సిబ్బందిని కేటాయించింది. 1200 మంది సిబ్బందిని కేటాయించిన ప్రభుత్వం.. కొత్తగా 11 పోలీస్ స్టేషన్లు ,13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, ఏడు మహిళా పోలీస్ స్టేషన్లు మంజూరు చేసింది. అలాగే, రెండు కొత్త జోన్లు ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసుకుంది. ప్రతి జోన్‌కి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక నుండి సిటీ మొత్తంలో 72 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు ఉండనున్నాయి. పోలీస్ స్టేషన్లకు ఇన్స్పెక్టర్లను కేటాయించడంతో పాటు ఆయా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ల బదిలీలు కూడా చేస్తుంది.

## సింహాచలం ఘటన పై తెలంగాణ సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో జరిగిన ప్రమాదం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో భక్తులు మరణించిన ఘటన తీవ్ర ఆవేదనను కలిగించిందన్నారు. భారీ వర్షాల కారణంగా గోడ కూలడంతో జరిగిన ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి చెందిన వారి 2లో

## ఆపరేషన్ కగార్‌లో కీలక పురోగతి..

ఆపరేషన్ కగార్‌లో కీలక పురోగతి సాధించాయి భద్రతా బలగాలు. మావోయిస్టులకు కంచుకోటలాంటి కర్రెగుట్టల్లో జవాన్లు తొలిసారి జాతీయజెండా ఎగరవేశారు. వామపక్ష తీవ్రవాదంపై ఇది ప్రభుత్వం సాధించిన విజయం అంటున్నాయి భద్రతా బలగాలు. మార్చి 31, 2026లోపు మావోయిస్టుల అంతమే పంతంగా 2లో



## రూ.500 నోటు రద్దు?



దేశంలోని 75 శాతం %ఏటీఎం%లలో సెప్టెంబర్ 2025 నాటికి 100, 200 రూపాయల నోట్లను అప్‌లోడ్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకులను ఆదేశించింది. %=దీ×% చేసిన ఈ సూచన తర్వాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. దీంతో రూ.500 రూపాయల నోటును కూడా రద్దు చేస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మరి ఈ అంశంపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం..బ్యాంకింగ్ నిపుణుడు, వాయిస్ ఆఫ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుడు అశ్వని రాణా ప్రకారం.. దేశంలోని ఏటీఎంలద్వారా ఉపసంహరించుకునే నగదులో రూ.100, రూ.200 నోట్లపై ఆధారపడటాన్ని పెంచాలని ఆర్‌బిఐ కోరుకుంటోంది. అలాగే, నగదు కోసం రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని అనుకుంటోంది. పెద్ద నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రూ.2000 నోట్లను చెలామణి నుండి తొలగించింది. రూ.2000 నోటును చెలామణి నుండి తొలగించినట్లే, రూ.500 నోటును కూడా చెలామణి నుండి తొలగించబోతున్నారా? అంటే దీనికి రిజర్వ్ బ్యాంక్ మాత్రమే సమాధానం చెప్పగలదు. కానీ సూచనలు ఇలా ఉన్నాయి. అది ఇప్పుడే జరగవచ్చు లేదా జరగకపోవచ్చు కానీ రాబోయే సంవత్సరంలో జరిగితే అది పెద్ద విషయం కాదని రానా అంటున్నారు.

ఇండియాలో డిజిటల్ లావాదేవీలు వేగంగా పెరిగాయని, డిజిటల్ కరెన్సీ ఈ-రూపాయిని ప్రవేశపెట్టడానికి ఆర్‌బిఐ సన్నాహాలు చేస్తోందని రాణా అన్నారు. అటువంటి పరిస్థితిలో రిజర్వ్ బ్యాంక్ కూడా కరెన్సీ ముద్రణ ఖర్చును తగ్గించాలని కోరుకుంటుంది. నిజానికి, ప్రభుత్వం నోట్ల ముద్రణకు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్ల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న నోట్లను %ఏటీఎం%లలో ఎక్కువ చెలామణిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. రూ.2000 నోటు లానే రూ.500 నోటు సరఫరాను క్రమంగా ఆర్బీఐ తగ్గించాలని భావిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు. అందుకే దేశంలో చిన్న నోట్ల చెలామణిని పెంచవచ్చు. రాణా ప్రకారం.. రూ.500 నోట్లను నిల్వ చేసుకునే వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు.

# కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం.

కేంద్రం కులగణన నిర్వహించాలని నిర్ణయించడం బీజేపీ తెలంగాణ దారిలోనే నడుస్తోందనడానికి నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. అంతేకాదు, తెలంగాణలో ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సింహాచలం ఘటన పై తెలంగాణ సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.

ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లోని సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటు చేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కాగా, మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు.

# కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపిన అబ్బావతిని నరసింహ

**పోచారం ఏప్రిల్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, మే డేను పురస్కరించుకొని పోచారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్బవతిని నరసింహ కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. నరసింహ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో కార్మిక శక్తికి తిరుగు లేదని కార్మికులు లేకపోతే ఏ పని జరగదని, ఎండనక, వాననక, తమ రక్తాన్ని చెమటగా మలిచి నిరంతరం శ్రమించే కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని అని అన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి సెండాఫ్ పలికిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీటిపారుదల శాఖ మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకకు విజయవాడ విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తిరుగు ప్రయాణంలో హెలిపాడ్ వద్ద పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సెండాఫ్ పలికారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో మంత్రులు తదితరులు ఉన్నారు

# సత్తా చాటారు.. అందోల్ విద్యార్థులు..

అందోల్: తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. సంగారెడ్డి జిల్లా అందోల్‌కి చెందిన ముగ్గురు విద్యార్థులు అత్యధిక మార్కులు తెచ్చుకున్నారు. అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాలలో సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థుల్లో మునాజ్జా బేగం 583 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, ఎన్. అఖిల 560 మార్కులతో ద్వితీయ, పి. సాయిచరణ్ 557 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. దేవిదాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల, నిరంతర కృషి ఫలితంగానే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

# ఆపరేషన్ కగార్‌లో కీలక పురోగతి..

ఆపరేషన్ కగార్ చేపట్టిన కేంద్ర బలగాలు..అందులో భాగంగా మావోయిస్టులకు గట్టిపట్టున్న కర్రెగుట్టల్లో వేట కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు కీలక నేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కోసం ఎప్పటికప్పుడు హెలికాప్టర్ల ద్వారా అదనపు బలగాలను తరలిస్తున్నారు. దట్టమైన అడవుల్లో తలదాచుకున్న మావోయిస్టుల కోసం శాటిలైట్ చిత్రాలను, అత్యాధునిక డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. బ్లాక్ హిల్స్‌గా పేరొందిన కర్రెగుట్టలు..మావోయిస్టులకు అత్యంత స్ట్రాటజిక్ లొకేషన్. గోదావరి ఒడ్డున, దట్టమైన అడవులు, కొండలతో ఈ ప్రాంతం ఉంటుంది. అంతేకాదు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర బార్డర్ లొకేషన్. దీంతో ఈజీగా తప్పించుకునే వీలు ఉంటుంది. గతంలో తమకు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను కేంద్రబలగాలు స్వాధీనం చేసుకోవడంతో..ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా మావోయిస్టులు ఉపయోగించుకుంటున్నారు. దీంతో ఇక్కడ కూడా నియంత్రణ సాధిస్తే మావోయిస్టుల నెట్‌వర్క్‌కు తీవ్ర దెబ్బ తగులుతుందన్న ఉద్దేశంతోనే భద్రతా బలగాలు ఆపరేషన్ కర్రెగుట్ట చేపట్టాయి. ఈ గుట్టల్లో ఇప్పటికే మావోయిస్టులు ఉపయోగించిన బంకర్లను, డంప్‌లను స్వాధీనం చేసుకున్నారు. 800 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ ప్రాంతం మొత్తం ప్రస్తుతం జవాన్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఈ గుట్టలో తలదాచుకున్న 1000 మంది మావోయిస్టుల కోసం అణువణువు గాలిస్తున్నారు జవాన్లు. మావోయిస్టుల కోసం డ్రోన్లతో గాలిస్తూ అనుమానం ఉన్న ప్రాంతాల్లో హెలికాప్టర్లతో బాంబులు వేస్తున్నారు. లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని మావోయిస్టులకు ఇప్పటికే స్పష్టమైన హెచ్చరికలను పంపించారు. రాయ్‌పూర్ నుంచి ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు ఐబీ చీఫ్ తపన్ దేకా. కర్రెగుట్టల్లో ఇప్పటికే తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు చేసిన బలగాలు.. కమ్యూనికేషన్ కోసం గుంజిపర్తి గ్రామంలో సెల్ టవర్‌ను కూడా ఏర్పాటు చేశారు.మరోవైపు భారీ ఎండల్లో దట్టమైన అడవుల మధ్య సాగుతున్న ఈ ఆపరేషన్‌లో బలగాలు కూడా టఫ్ కండీషన్‌ను ఫేస్ చేస్తున్నాయి. భారీ ఎండలకు జవాన్లు డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. దీంతో అస్వస్థతకు గురైన వారిని హెలికాప్టర్‌లో బీజాపూర్ తరలిస్తున్నారు. వారి ప్లేస్‌లో బ్యాకప్ టీములను పంపిస్తున్నారు. అయితే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా..ఆపరేషన్‌పై వెనక్కి తగ్గేదే లేదంటున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టు ఉద్యమాన్ని బలహీనపరచాలంటే కర్రెగుట్టల్లో ఆధిపత్యం సాధించడం కీలకమని చెబుతున్నారు. మరోవైపు తాము చర్చలకు సిద్ధమంటూ లేఖను విడుదల చేశారు మావోయిస్టులు. ప్రజా సంఘాలు కూడా కాల్పులు విరమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.అటు కేంద్రం మాత్రం ఆపరేషన్ కగార్‌పై వెనకడుగు వేసేది లేదంటోంది.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు







పి పూజ 545/600 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫణిగిరి మొదటి ర్యాంకు

**నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 30 )** మార్చి 2025 లో జరిగిన ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో నాగారం మండలం నుండి మహాత్మ జ్యోతిబా రెసిడెన్షియల్ పాఠశాల మరియు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణతను సాధించి తమ సత్తా చాటారని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల నుండి బి.నందకుమార్ 568 మార్కులతో పాఠశాల మొదటి ర్యాంకు మరియు నాగారం మండల స్థాయిలో మొదటి ర్యాంకును సాధించాడు. ఎస్ హర్షవర్ధన్ 551 మార్కులతో పాఠశాల రెండవ ర్యాంకును,బి యశ్వంత్ 549 మార్కులతో మూడో ర్యాంకులను సాధించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి ఫణిగిరి జిల్లా పరిషత్ పాఠశాల నుండి పి.పూజ 545 మార్కులతో పాఠశాల మొదటి ర్యాంకు, పసునూరు మోడల్ స్కూల్ నుండి జె శివ గణేష్ 545 మార్కులతో పాఠశాల మొదటి ర్యాంకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈటూరు నుండి మేడబోయిన ప్రశాంత్ 541 మార్కులతో పాఠశాల రెండవ ర్యాంకును సాధించారు.ప్రైవేట్ పాఠశాలల నుండి మేరీ మదర్ పాఠశాల నుండి 559 మార్కులతో సాయిశ్రీ మొదటి ర్యాంకు, మరియు నాగారం మండల స్థాయిలో రెండవ ర్యాంకును పొందుకున్నారు.లక్ష్మీ ప్రసన్న 554 మార్కులతో పాఠశాల రెండవ ర్యాంకు బండ గొర్ల శ్రావణి 553 మార్కులతో మూడవ ర్యాంకును సాధించారని తెలియజేశారు. మండలంలోని సగం కంటే ఎక్కువ ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాయని . అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను వారు అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు.తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకి పంపించాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రతిభావంతమైన ఉపాధ్యాయులచే విద్య బోధన ఉంటుందని,ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచితంగా దుస్తులు, మధ్యాహ్న భోజనం లాంటి ఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.

# పదో తరగతి ఫలితాలలో శ్రీనిధి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పదో తరగతి ఫలితాలలో కొండాపూర్ శ్రీనిధి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఈ పాఠశాలకు చెందిన పి.కీర్తన 575 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది..బి.శ్రీనిధి 557, కె.ఎక్శ్విత్ 549 , బి.చరణ్ 549, జి.సూర్య వినయ్ 546, సుమిదాస్ 545, ఏం.జస్వంత్ 534 పి.అక్షిత 531 ,సిహెచ్ మణికంఠ 527 , టి.గౌతమ్ 527 ,పి.మేఘన వైష్ణవి 526 జి.కీర్తన 518మార్కులు సాధించి సత్తా చాటారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.




# భూభారతి'పై అవగాహన పెంచుకోవాలి బీ ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : భూ భారతి చట్టం – 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి జోన్ జోనల్ కార్యాలయంలో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాంధీ,రంగారెడ్డి జిల్లా ఆర్డీఓ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ అవగాహనా సదస్సులో తహసీల్దార్ వెంకారెడ్డి, రెవెన్యూ సిబ్బంది కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,హమీద్ పటేల్ , దొడ్ల వెంకటేష్ గౌడ్ ,జగదీశ్వర్ గౌడ్ , నార్నే శ్రీనివాసరావు ,ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అపుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. దీని ద్వారా అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూభారతిలో ఉన్నాయన్నారు. మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి జిల్లాకు వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రీకరణ జరుగుతుందని అన్నారు. కొత్త "భూభారతి" చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,రెవెన్యూ శాఖ మంత్రి.పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐలు చంద్రారెడ్డి, శ్రీనివాస్ ,అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుచి టిఫిన్స్ - స్నాక్స్" ను ప్రారంభించిన శేరిలింగం పల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ పరీక్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "రుచి టిఫిన్స్ %డ% స్నాక్స్" టిఫిన్ సెంటర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఫిన్ సెంటర్ యాజమానులు అప్పారావు, వెంకటేశ్వరావు, వెంకట్ రావు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, హరి గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత బిజెపి నిర్మాణమే మన ధ్యేయం - మాధవరం కాంతారావు



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ 115 డివిజన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు బాలాజీ నగర్ 115 డివిజన్ ప్రత్యేక ఇంచార్జ్ జి.శేఖర్, అతిథిగా బిజెపి కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాదవరం కాంతారావు హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ పోలింగ్ బూత్ వారిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అదిష్టానం సూచించిన అన్ని పార్టీ కార్యక్రమాలను సమీష్టిగా విజయవంతం చేయాలని, త్వరలోనే జాతీయ అధ్యక్షుడు మరియు తెలంగాణ నూతన రథసారథిని ప్రకటిస్తారని తదనుగుణంగా ఇప్పటికే కార్యాచరణ రూపుదిద్దుకుందని పేర్కొన్నారు, అనంతరం, కాంతారావు మాట్లాడుతూ శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులు వీలైనంత త్వరగా పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేయాలని, ఈ విషయంలో కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించిందని.. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలకు ఇవి దోహదపడతాయని ఆయన అన్నారు. మేడ్చల్ అర్బన్ జిల్లా శాఖ సూచన మేరకు అసెంబ్లీ పరిధిలోని అన్ని డివిజన్లకు నూతన అధ్యక్ష ప్రకటనకు సంబంధించిన కార్యాచరణ వేగవంతమైందని అతి త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పార్టీ హైకమాండ్ ప్రకటించనున్నట్లు తెలిపారు, ఇక పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న యుద్ధ తీరును గోప్యతగా ఉంచాలని, సోషల్ మీడియాలో సత్యదూరమైన ప్రచారాలను మానుకోవాలని, ఇది మన దేశ భద్రతకు సంబంధించిన అంశమని దేశ పౌరులందరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఉగ్రవాదాన్ని సమూలంగా ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న భారత ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వినోద్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, అనీల్, సంతోష్, శ్రావణ్, వేణు గోపాల్, రాములు, సూరి బాబు, ప్రేమ్, గణేష్, వేంకటరమణ, కల్యాణ్, శ్రీనివాస్, శివ, రేణుక, లక్ష్మీ పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ను కలిసిన వినోద్



పోచారం ఏప్రిల్ 30 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ .. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రియదర్శిని మీటింగ్ లో నేషనల్ ప్రెసిడెంట్ ఉదయభానుని కలిసిన ఘట్కేసర్ కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ వినోద్.

వినోద్ మాట్లాడుతూ నేషనల్ ప్రెసిడెంట్ ఉదయభాను నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

# వారికి నెల రోజుల సమ్మర్ సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

ప్రస్తుతం తెలంగాణలో విద్యాసంస్థలకు సమ్మర్ హాలిడేస్ కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు విద్యార్థులకు సెలవులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలకు కూడా తెలంగాణ ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. మే 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు వేసవి సెలవులను ప్రకటిస్తున్నట్లు వెల్లడించింది. అయితే ఈ సెలవుల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ద్వారా గుడ్లు, సరుకులు సరఫరా చేయనుంది. సెలవుల్లో అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటి సర్వే వంటి విధులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే వేసవి కాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు వేసవి సెలవులు ఇవ్వాలని అంగన్‌వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఇటీవల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే అంగన్‌వాడీ యూనియన్ల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులను ప్రకటించింది.

# సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా టి.మోహన్ రాజు పదవి బాధ్యతలు చేపట్టారు.



నమస్తే హైదరాబాద్ : టీ.మోహన్ రాజు బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుండి డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా పనిచేస్తూ రెండు సంవత్సరాలు బాపట్ల జిల్లాలో పనిచేశారు. అనంతరం 2024 సంవత్సరం జనవరిలో జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. నవంబర్ మాసంలో డిప్యూటేషన్ పై జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాపట్ల జిల్లాకు ప్రభుత్వం నియమించడం జరిగింది. తిరిగి బాపట్ల జిల్లా సమాచారశాఖకు పూర్తి ఆదనపు భాధ్యతల పై అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రభుత్వనియమించడంజరిగింది. జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం పదవీ బాధ్యతలను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ సహాయకులు పద్మావతి, జూనియర్ సహాయకులు రవి , సుభాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# వేదాలు...మానవ మనుగడకు దోహదం

## సమాజాన్ని జాగృతం చేసేదే వేద విద్య...

## శ్రీ గురుమధనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి



నమస్తే హైదరాబాద్ :

వేదాలు మానవ మనుగడకు దోహదపడుతుండగా, సమాజాన్ని సైతం జాగృతం చేస్తుందని శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ, శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవర%శీ% చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్రంలో బుధవారం శ్రీ శారదా స్మార్త వేద విద్యాలయ విద్యార్థులకు జయ పట్టా ప్రదానం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. వర్గల్ క్షేత్రంలో వేద విద్యను పొందిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉండగా, ఆధ్యాత్మికత, జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, నైతికత, సమాజ సంక్షేమం లక్ష్యంగా గురువులు ఇక్కడ విద్యాబోధన అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా వేదం అనేది ఒక విద్య కాకుండా జీవన విధానంగా భావిస్తూ విద్యార్థులు వేద విద్యను విస్తృతం చేసి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. వేద విద్య అభ్యసించే విద్యార్థులు ఆధ్యాత్మికతను పెంపొందిస్తూ దైవానికి దగ్గరై అక్షరజ్ఞానం, ఆత్మజ్ఞానం పొందుతారని అన్నారు. వేద విద్యలో గురువుల పాత్ర కీలకం కాగా, చిరుప్రాయంలోనే విద్యార్థులకు వేద విద్యను బోధిస్తూ తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. అయితే నైతిక, వ్యక్తిత్వ విలువలు, జ్ఞానం, ధర్మం, ఆధ్యాత్మిక భావన తదితర పెంపొందిస్తూ%శీ%డగా, పురాతన కాలం నుండి వేదాలు మానవ మనుగడకు మూలాలుగా నిలుస్తున్నట్లు చెప్పారు. ఉన్నత లక్ష్యంతో ఏర్పాటైన వర్గల్ శ్రీ శారద స్మార్త వేద విద్యాలయ%శీ% ఆకాంక్షలకు అనుగుణంగా వేద విద్యార్థులు దృష్టి సారించడంతోపాటు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి పదవి స్థాయిని దిగజార్చుతున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.....

## గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నమస్తే హైదరాబాద్ :

బసవ జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి పదవి స్థాయిని దిగజార్చేలా ఉన్నాయని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బసవ జయంతి,పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదల కార్యక్రమంలో పనికిరాని మాటలు మాట్లాడి రేవంత్ రెడ్డి తానింకా ప్రతిపక్షంలోనే ఉన్నాడనే భావనతో తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నాడని అన్నారు.వరంగల్ లో జరిగిన సభను జీర్ణించుకోలేని రేవంత్ రెడ్డి బసవ జయంతి కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తన అక్కసు వెళ్ళగక్కడం శోచనీయమన్నారు. మొన్న జరిగిన వరంగల్ సభలో కెసిఆర్ ఎంతో హుందాగా తెలంగాణ ఏర్పాటుకు పడ్డ కష్టాలతో పాటు కేవలం ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రజల సమస్యల మీదనే మాట్లాడి తన స్థాయిని పెంచుకునే రీతిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన తెచ్చుకోవడానికి సరిపడా సమయం ఇచ్చామని వారి అవగాహన లేమితో రాష్ట్రం అధోగతి పాలవుతుందని, గతంలో సజావుగా నడిచిన సంక్షేమ పథకాలను కూడా ఇవ్వలేక పోతుందని కేసీఆర్ ప్రజల్లో ఉన్న వాస్తవ అంశాలను ప్రస్తావిస్తే దానికి సమాధానం చెప్పే శక్తి లేని రేవంత్ రెడ్డి ఎప్పటిలాగానే కెసిఆర్ మీద అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన అంశాలను అమలు చేసి వారి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో కేసీఆర్ కు తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, అభివృద్ధి ప్రదాతగా గొప్ప స్థానం ఉందని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడినంత మాత్రాన ఆ స్థానాన్ని తీసివేయలేరని అన్నారు. ముఖ్యమంత్రిగా అత్యంత గౌరవప్రదమైన స్థానాన్ని ప్రజలు రేవంత్ రెడ్డికి ఇచ్చినప్పటికీ ప్రజలకు అందించాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అటకెక్కించి కేవలం కేసీఆర్ మీద అవాకులు చివాకులు పేలడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చాలనే చీప్ పాలిటిక్స్ చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలు అత్యంత చైతన్యవంతమైన వారని ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిపోయిందని గ్రహించే కేసిఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపరచాలనే ఆలోచనతోనే వరంగల్ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ ప్రభుత్వానికి షాక్ ఇచ్చారన్నారు. ప్రజలు సభ విజయవంతం చేయడం ద్వారా ఇచ్చిన షాక్ కు తోడుగా కేసీఆర్ తన ప్రసంగంలో ఎక్కడ రేవంత్ రెడ్డి పేరు తీసుకోకపోవడంతో ఫ్రస్టేషన్లో రేవంత్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ పట్ల కెసిఆర్ కున్న కమిట్మెంట్ మరెవ్వరికీ లేదనే విషయం తెలంగాణ ప్రజలకు తెలుసని, ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రతి సందర్భంలో కేసీఆర్ ప్రజల వెంబడే ఉన్నారన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా గత 25 ఏళ్లుగా కేసీఆర్ వెంబడే తెలంగాణ సమాజం ఉందని అన్నారు. తెలంగాణ చరిత్ర నుండి గాని తెలంగాణ ప్రజల నుండి గాని కెసిఆర్ ను ఎవరు విడదీయలేరని కెసిఆర్ ఎప్పుడు తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడుతూనే ఉంటారని అన్నారు. తెలంగాణ సాధకుడిగా గొప్ప పరిపాలనా దక్షుడిగా తెలంగాణ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కేసీఆర్ చావును కోరుకోవడం, సమాధి అవుతారని మాట్లాడడం రేవంత్ రెడ్డి అవివేకానికి,అహంకారానికి నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని తెలంగాణ ప్రజలు ఎవరు హర్షించారని కచ్చితంగా రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి తీరుతారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైనందుకు,కెసిఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా పనికిరాని చిల్లర మాటల్ని బంద్ చేసి పరిపాలన మీద దృష్టి పెట్టాలని లేనిపక్షంలో తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి ఆదర్శనంగా నిలిచిన వెంకటాచారి.




నమస్తే హైదరాబాద్ :


క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి విధి నిర్వహణనే కర్తవ్యంగానిరంతరం పనిచేసి అందరి మన్ననలు పొందిన సీనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) ఎం వెంకటాచారి అభినందనీయుడని ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ (జి హెచ్ జెడ్) తిరుమలమ్మ, బీనా తెలిపారు. ఆర్టీసీ డిప్యూటీ సీఈవో (జీహెచ్ జెడ్) కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) గా విధులు నిర్వర్తిస్తున్న ఎం వెంకటాచారి పదవి విరమణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించి ఎప్పటికప్పుడు తన పనులను పూర్తిచేసి అందరికి ఆదర్శంగా నిలిచి మన్నలను పొందినట్లు తెలిపారు. ఆయన పాటించిన క్రమశిక్షణ, విధి నిర్వహణను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ కే ఎల్ ఎన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్(ఫైనాన్స్) యాదయ్య, నర్సిరెడ్డి, స్వరూప రాణి, సూపరిండెంట్(ఫైనాన్స్) వెంకటయ్య, సత్తయ్య, అబ్బయ్య, ఉద్యోగులు రాములు, నీల శ్రీశైలం, వెంకటయ్య, ఆర్ కే రావు, శ్రీనివాస్, నీలిమ, హరిష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.


# SSC ఫలితాల్లో ZPHS

## చెన్గోముల్ పాఠశాలలో ప్రభంజనం

### విద్యార్థులు వడ్ల అక్షర 562/600,

### సారా బేగం 545/600లతో ప్రభంజనం





నమస్తే హైదరాబాద్ : నేడు విడుదలైన %ూాజ% ఫలితాలలో పూడూరు మండలంలోనే %ళ్గాూా% చెన్గోముల్ విద్యార్థులు
వడ్ల అక్షర 562 మార్కులతో ప్రథమ స్థానంలో, సారా బేగం 545 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.అలాగే జిల్లా స్థాయి టాపర్ల లిస్టులో కూడా చేరి %ళ్గాూా% చెన్గోముల్ పాఠశాలను, గ్రామాన్ని జిల్లా స్థాయిలో నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. చనుగొమ్ముల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించడం ఆనందంగా ఉంది మమ్ములను ప్రోత్సహించిన మా పాఠశాల ఉపాధ్యాయులకు మా యొక్క కృతజ్ఞతలు భవిష్యత్తులో ఇంకా బాగా చదివి సాఫ్ట్వేర్ ఇంజనీర్ కావాలనేదే మా లక్ష్యం అని సార బేగం వడ్ల అక్షర ధన్యవాదాలు తెలిపారు.

# ముత్తిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ....

నమస్తే హైదరాబాద్ :

మోట కొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. మొత్తం విద్యార్థులు 19 మంది ఉండగా అందరూ ఉత్తీర్ణత సాధించారు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత పాఠశాలలో క్లాస్ ఫస్ట్ మార్కులు నీలా ఉ దయశ్రీ 538 ఫస్ట్ ర్యాంక్ సాధించగా జయ గణేష్ సెకండ్ 528 ఫస్ట్ క్లాస్ 16 మంది విద్యార్థులు 85 శాతం ఉత్తీర్ణతతో పాసయ్యారు సెకండ్ క్లాస్ ముగ్గురు విద్యార్థులు 15 పర్సంటేజ్ తో ఉత్తీర్ణత సాధించారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# నూతన ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు

నమస్తే హైదరాబాద్ :

ఆలేరు మండలానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ బుధవారం ఆలేరులో నూతన ఏమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు శ్రావణ్ కుమార్ కు పంతం కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.



## అమృతమ్మకు ఘనంగా నివాళులర్పించిన.. మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య




నమస్తే హైదరాబాద్ : గుండాల మండలం, వెల్మజాల గ్రామానికి చెందిన పంజాల వెంకన్న, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ పిఏ తల్లి గారైన పంజాల అమృతమా ఇటీవల అనారోగ్యం బారిన పడి మృతి చెందగా, బుధవారం జరిగిన దశదినకర్మలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య హాజరై అమృతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఏ వెంకన్నను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎ ఏం సీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, దయ్యాల సంపత్, చిమ్మి శివ మల్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కులే జీవితానికి కొలమానం కాదు

### ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ సత్యరాజ్ ఉపారపు



నమస్తే హైదరాబాద్ : ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రముఖ సామజిక సేవకులు ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ సత్యరాజ్ ఉపారపు శుభాకాంక్షలు తెలిపారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు మరియు ఫెయిల్ అయిన విద్యార్థులెవరు ఆధైర్య పడవద్దని నిరాశకు లోనై క్షణికావేశంలో ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన పేర్కొన్నారు. చదువంటే మార్కులు తెచ్చుకోవడం కాదు. జీవితాన్ని నేర్చుకోవడం, పరీక్షలో ఫెయిలవడం సరిదిద్దుకోలేని తప్పిదం కాదు అందరు ఎప్పుడో ఒకప్పుడు ఫెయిల్ అవుతారు. కానీ పరీక్షలో మార్కులే ప్రతిభకు,సామర్థ్య నికి కొలమానం కాదు ఇదే అంతిమ పరీక్ష కుడా కాదు. పరీక్ష తప్పినంత మాత్రాన మార్కులు తక్కువ వచ్చినంత మాత్రన జీవి
తం కోల్పోయినట్టు కాదని కొత్త అవకాశాలను సృష్టించు
కుని పట్టుదలతో ముందుకు సాగాలని తల్లిదండ్రులు
వారి పిల్లలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని మోటివేషనల్
సత్యరాజ్ పాపు
స్పీకర్ సత్యరాజ్ ఉపారపు
కోరడం జరిగింది. దేశ భవి
ష్యత్తు నిర్మాణంలో విద్యార్థు
లు యువతదే కీలకపాత్ర అని
చిన్న చిన్న కారణాలతో వారు
జీవితాన్ని చాలించి తల్లిదండ్రు
లకు కడుపు కోత మిగిలిం చ
డం చాలా బాధాకరమని
సామజిక సేవకులు మోటివేషన్ స్పీకర్ సత్యరాజ్ ఉపా
రపు ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన
జీవితంలో విజయం సాధిం చిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. మంచి గుణపాఠంఫెయిల్యూర్ జీవితాన్ని నేర్పిస్తుంది. జీవితంలో ఫెయిల్యూర్ కూడా ముఖ్యమైన అవసరమే.. జీవితం మనం అనుకున్నట్లుగా ఉండదు. మార్పులు సహజం. ప్రతి కూలమైన సందర్భాలు ఎన్నో వస్తాయి. ఫెయిల్యూర్ అనుభవమైనప్పుడే మనం సమాజంలో ప్రతికులతలో ఎలా ఉండగలం, నేర్చుకునే స్వభావం, స్పందించే గుణం తెలుస్తాయి. అందుకే ఫెయిల్యూర్ కూడా పాఠమే అందరికీ అవసరమే...

## అకాల వర్షం.. రైతుకు నష్టం

నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బుధవారం కురిసిన అకాల వర్షం రైతులకు నష్టం మిగిల్చింది. నోటికాడికి వచ్చిన ముద్ద నేలపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత ఉన్నా సాయంత్రం నాలుగు గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈదురుగాలులతో కూడిన వర్షంతో కొనుగోలు కేంద్రాలు, మార్కెట్‌లో ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడంతో చాలా మంది రైతుల ధాన్యం తడిసి వరదలో కొట్టుకుపోయింది. తడిసిన ధాన్యాన్ని తరగు లేకుండా ప్ర భు త్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రజా చైతన్యం ద్వారానే కుల వివక్ష, నిర్మూలన సాధ్యమౌతుంది

### బర్రె సుదర్శన్ డి వి ఎం సి సభ్యులు
### కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త



నమస్తే హైదరాబాద్ : ఆధునిక భారతదేశంలో ఇంకా అంటరానితనం, కుల వివక్ష కొనసాగడం చాలా దురదృష్టకరమని జిల్లా ఎస్సీ/ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. బుధవారం భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామంలో జరిగిన "పౌర హక్కుల దినోత్సవం"లో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో కులాల మధ్య అనైక్యత చోటు చేసుకోవడం, ఒకరిని ఒకరు బహిష్కరణ చేసుకోవడం పరిపాటిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి సుమారు 80 సంవత్సరాలౌతున్నా ఇంకా కులాల పేరుతో మతాల పేరుతో మనుషుల మధ్య అగాధం ఏర్పడుతుందని ఆయన ఆవేదన చెందారు ప్రభుత్వ అధికారులు, ప్రతి నెల చివరి రోజున జరిగే పౌరహక్కుల దినోత్సవంలో తప్పనిసరిగా పాల్గొని ప్రజలను చైతన్యం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ లోని నిజామాబాద్ జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళలను శ్రీ రామ నవమి రోజున గుడిలో నుండి బహిష్కరణ చేయడం, ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ జిల్లా లోని పీఠాపురం లో దళితులను సాంఘిక బహిష్కరణ చేయడం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ -17 ప్రకారం చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ పౌర హక్కుల దినోత్సవం లో హెల్త్ ఆఫీసర్ రమాదేవి వేసవికాలంలో ఆరోగ్య సమస్యలు, నివారణ మార్గాలపై, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వసంత కుమారి పిల్లల చదువులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వసతి గృహా సౌకర్యాల గురించి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి .కే. వసంత కుమారి, గ్రామ ఇంచార్జీ కార్యదర్శి సుక్క పరమేష్, మాజీ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, ఎం ఎల్ హెచ్ పి దివ్య, ఆశా కార్యకర్త, నాయకులు నర్సింగ్ రావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ ప్రమాద మృతుల బాధిత కుటుంబాలకు అండగా - బీర్ల ఐలన్న



నమస్తే హైదరాబాద్ : మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ లీగ్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించి మరణించినటువంటి (3) ముగ్గురి కుటుంబాలకు ఒక్కొక్కరి కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేసి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి వాళ్లకు ఇప్పిచ్చిన టువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి బాధిత కుటుంబాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సంఘటనలో తీవ్ర గాయాలై యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నటువంటి మిగతా వ్యక్తులకు కూడా పూర్తిస్థాయిలో చికిత్స నిమిత్తం ఎంత డబ్బులు ఖర్చైనా కంపెనీ యాజమాన్యం పూర్తిగా భరించాలని తదుపరి ఇంటికి వచ్చినా తరువాత నెల కానీ రెండు నెలలు గాని విశ్రాంతి సమయంలో వారికి అయ్యే ఖర్చులు కంపెనీ యజమాన్యం భరించాలని ప్రతి ఒక్కరికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లిచాలని యజమాన్యన్ని ఒప్పి%శీ%చడం జరిగింది . ప్రమాదవశాత్తు ఎవరైనా మరణించిన ఇదే తీర్మాణం వర్తిస్తుంది అని తెలిపారు. వీళు పూర్తిగా కోలుకోక పనిచేయలేని పరిస్థితి ఎదురైతే వారి సమస్యను కూడా మళ్ళీ మాట్లాడేలా నిర్ణయించారు.

## ఉగ్రవాదుల దాడులను ఖండించండి-

### దోషులను కఠినంగా శిక్షించాలి
### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్




నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు చంపడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈరోజు "నిరసన ప్రదర్శన" చేపట్టడం జరిగింది

ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ గారు మాట్లాడుతూ, పహాల్గములో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని, ఈ దాస్టికానికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రపంచవ్యాప్తంగా దౌత్య చర్యలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వము నిఘా విభాగాన్ని పటిష్టం చేయాలని, సైనిక విభాగంలో ఉన్న 1,80,000 పోస్టులను భర్తీ చేయాలని, సాధారణ పౌరులకి రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా కార్యదర్శిలు డి. స్వామి, కె రాజగోపాల్, కె శ్రీనివాస్, కె. రవికుమార్, జి. వి. రమణారావు, జె కరుణాకర్, జి.సిద్దులు,జిల్లా నాయకులు బి.నర్సిరెడ్డి, ఎన్. కృష్ణారెడ్డి, డి. రవి, ఎస్. అనిల్, గీత, ఎం. సేవ, డి. వెంకన్న, పి. మోహన్ రెడ్డి, కె భాస్కర్, బి. యాదగిరి, ఎస్. వెంకటేశ్వర్లు, పి. నర్సయ్య, హరిశంకర్, మధుబాబు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## పది ఫలితాలలో శ్రీ గౌతమ్ హైస్కూల్ ప్రబంజనం.

నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ గౌతమ్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో విజయకేతనం ఎగురవేశారు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థిని కొంపెల్లి రమ్యశ్రీ తండ్రి దేవదాస్ 10/10 జీపీఏ 566/600 మార్కు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ మిర్యాల దుర్గ ప్రసాద్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ అభిరామ్ 10/10 జీపీఏ 551/600 సాధించి రెండవ స్థానంలో నిలిచాడు మరియు పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్రీ గౌతమ్ హై స్కూల్ లో మంచి విద్యాబోధన జరుగుతుందని పిల్లల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధను తీసుకోవడం వల్ల మా పిల్లలు మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

# జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ప్రారంభం

**నమ్మకంతో కూడిన నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలి.**
**జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ దినదినాభివృద్ధి సాధించాలి.**
**మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు.**



నమస్తే హైదరాబాద్ : వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో రాణించాలంటే నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తి ముఖ్యమని వినియోగదారుల ఆలోచనలు, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి సాధించాలన్నారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయంలోజిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ప్రారంభం.

నమ్మకంతో కూడిన నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలి.
జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ దినదినాభివృద్ధి సాధించాలి.
మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు.

వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో రాణించాలంటే నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తి ముఖ్యమని వినియోగదారుల ఆలోచనలు, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి సాధించాలన్నారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయంలో జిఎంఎ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు. జిఎంఎ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కూలిపోవడం బీఆర్ఎస్ వైఫల్యం

## కాళేశ్వరం రుణాల కోసం తెలంగాణ ఏటా 16,000 కోట్ల రూపాయల వడ్డీని చెల్లిస్తోంది

## మూడు బ్యారేజీల నిర్మాణాత్మక పతనాన్ని ఎన్డీఎస్ఏ ధృవీకరించింది

నమస్తే హైదరాబాద్ :
కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహిస్తుంది.

ఇది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మానవ నిర్మిత అతిపెద్ద విపత్తు మరియు భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం వల్ల సంభవించిన అత్యంత ఖరీదైన ఇంజనీరింగ్ వైఫల్యం.

ఈ లోపభూయిష్ట ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న అధిక ధర రుణాలపై వడ్డీ, వాయిదాల కోసం తెలంగాణ ప్రస్తుతం ఏటా 16,000 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది.

ఈ రోజు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తుది నివేదికను సచివాలయంలో విడుదల చేశారు.

ఈ పరిశోధనలు మూడు బ్యారేజీలు–మేడిగడ్డ, అన్నారం మరియు సుండిల్లల



నిర్మాణాత్మక పతనాన్ని ధృవీకరించాయి మరియు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో మునుపటి పాలన యొక్క అసమర్థత, నిర్లక్ష్యం మరియు ఉద్దేశపూర్వక దుర్వినియోగాన్ని బహిర్గతం చేశాయి.

కాలేశ్వరం ప్రాజెక్ట్ శాస్త్రీయ సూత్రాలపై ఆధారపడలేదు, కానీ అబద్ధాలు, ప్రచారం మరియు తప్పుడు ప్రచారం యొక్క ప్రచారం మీద ఆధారపడింది.

అసలు ప్రణాళిక డా. బి. ఆర్. అని నేను ప్రజలకు గుర్తు చేయాలనుకుంటున్నాను. తుమ్మడిహట్టి వద్ద అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్, దీని కోసం అప్పటి తెరాస ప్రభుత్వం కూడా జాతీయ ప్రాజెక్ట్ హెూదాను కోరింది.

అయితే, కేసీఆర్ దానిని వదిలేసి, రెండు ప్రాజెక్టులు పూర్తవుతాయని అబద్ధపు హామీ ఇచ్చి, కాళేశ్వరం ప్రారంభించడానికి ప్రతిదీ రీఇంజినీరింగ్ చేసి రీడిజైన్ చేశారు.

స్థిరమైన ప్రణాళికకు బదులుగా, మునుపటి పాలన అధిక వడ్డీ రుణాల ద్వారా నిధులు సమకూర్చిన సత్వర అమలును ఎంచుకుంది, ఫలితంగా భారీ ఆర్థిక నష్టాలు సంభవించాయి. మూడు బ్యారేజీలు నిర్మాణాత్మకంగా కూలిపోయాయి.

వాస్తవాలను నమోదు చేయడానికి మరియు ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును ఎలా దుర్వినియోగం చేశారో చూపించడానికి నేను ఈ ప్రెజెంటేషన్ ఇస్తున్నాను.

చట్టపరమైన ఆదేశాలను ఉల్లంఘిస్తూ, భద్రతా నియమావళిని విస్మరించారని, బోర్ హెూల్ పరిశోధనలు సరిపోవని, నిర్వహణ రికార్డులు లేవని ఎన్. డి. ఎస్. ఏ. నివేదిక ధృవీకరించింది.

2019 లోనే సీపేజ్ మరియు నష్టం యొక్క సంకేతాలు గుర్తించబడ్డాయి, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని విస్మరించింది. ఈ నేరపూరిత నిర్లక్ష్యం వల్ల





తెలంగాణకు వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లింది.

కాళేశ్వరం కూలిపోవడం సహజ విషాదం కాదు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వ బాధ్యతారహితమైన నిర్ణయాల ప్రత్యక్ష ఫలితం. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవితాలకు తీవ్ర దెబ్బ తగిలింది.

ఈ విఫలమైన ప్రాజెక్టుకు రుణ చెల్లింపుల కోసం తెలంగాణ ప్రతి సంవత్సరం 16,000 కోట్ల రూపాయలు చెల్లిస్తోంది. ఇది రాజకీయ కుట్రల వల్ల కోల్పోయిన ప్రజా డబ్బు.

దెబ్బతిన్న నిర్మాణాల అత్యవసర స్థిరీకరణ, మరమ్మత్తు మరియు పునరావాసం కోసం ఎన్. డి. ఎస్. ఏ. నివేదిక సిఫార్సు చేసింది, నిపుణులచే నడపబడే సాంకేతిక జోక్యం అవసరం ఉంది.

కాంగ్రెస్ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని నేను హామీ ఇస్తున్నాను.

క్యాబినెట్ చర్చల తర్వాత అన్ని నిర్ణయాలు తీసుకోబడతాయి. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విపత్తుకు దారితీసిన ఆదేశాలు ఇచ్చిన వారు జవాబుదారీగా ఉంటారు.

బీఆర్ఎస్ పాలన తెలంగాణకు ఎలా ద్రోహం చేసిందనే దానిపై పౌరులకు అవగాహన కల్పించడానికి ప్రజా అవగాహన ప్రచారం నిర్వహించనున్నారు.

ఇది రాజకీయం కాదు. ఇది ప్రజా మౌలిక సదుపాయాల యొక్క అరుదైన మరియు స్థూల వైఫల్యం.

ఇప్పటికే ఒక న్యాయ కమిషన్ను ఏర్పాటు చేసి, ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటారు.

ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకరన్, జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, లోక్సభ ఎంపీ బలరామ్ నాయక్, పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.


ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి – నీటిపారుదల, ఆహార, మరియు పౌర సరఫరాల మంత్రి.

---

పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజక వర్గం క్రోసూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరుమళ్ళపల్లి కోటయ్య కుమారుడు వివాహం ఊటుకూరు ఆర్సీఎం చర్చి నందు రమేష్ బాబు వధువు షారోన్ లిల్లీ వివాహములో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ%శీ% మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు వధువు వరులను ఆశీర్వదించినారు. ఆయనతోపాటు క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు డాక్టర్ మహమ్మద్ షరీఫ్. ఈద సాంబిరెడ్డి. వైస్ చైర్మన్ గార్లపాటి దాసు. క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు వేలది అప్పారావు. వైస్ ఎంపీపీ విప్పల వెంకట్రామిరెడ్డి. పెదకూరపాడు ఎంపీపీ మీరయ్య. ఆనంద్. దుగ్గి చినబాబు. మేరుగా శ్రీనివాసరావు. కంచర్ల అచ్యుతరావు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు దీవించి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసినారు.



# బోర్డుపై కూరగాయల ధరల అధిక ధరలకు అమ్మితే చర్యలు!ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : మున్సిపాలిటీని రాష్ట్రంలోనే స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.

పట్టణంలో రైతు బజార్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 13.28 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజా సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా వ్యాపించే అంటు వ్యాధులను నివారించడానికి, పట్టణ ప్రగతిలో భాగంగా టాయిలెట్స్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. పట్టణంలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి పబ్లిక్ టాయ్లెట్స్ నిర్మిస్తామన్నారు. ప్రజలు ఈ టాయిలెట్స్ ను ఉపయోగించుకుని బహిరంగ మల, మూత్ర విసర్జనకు స్వస్తి పలకాలని, స్వచ్ఛ కందుకూరు కు సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ముందుగా పబ్లిక్ టాయిలెట్స్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు కాంట్రాక్టర్ పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతు బజార్ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత పరిశీలించారు. రైతు బజార్ లోని బోర్డుపై ఉన్న కూరగాయల ధరలను పరిశీలించి, ప్రజల వద్దకు వెళ్లి ధరలను అడిగి తెలుసుకున్నారు.. కూరగాయలను అధిక ధరలకు అమ్మినచో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూషా, రాష్ట్ర బీసీ సెల్ కార్ కార్యదర్శి చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, బిజెపి నాయకులు వరప్రసాద్, జొన్నాదుల రాఘవులు రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ నజీర్, అత్తంటి శ్రీహరి నాయుడు, వడ్డెళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, రావూరి రామకోటయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, పొడపాటి నాగేశ్వరరావు,ముచ్చు వేణు, చదలవాడ ఇమ్మానియేల్, చేవూరు రమేష్,చనమాల శ్రీధర్, షేక్ మూసా, పులి నాగరాజు, తలతోటి మస్తాన్, గుమ్మా శివ, అత్తంటి శివకృష్ణ, చక్కా కేశవ, రాజా, జియావుద్దీన్, శ్యామ్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి ద్వారా భూ సమస్యలకి స్థిరమైన పరిష్కారం

- భూములకి పక్కాగా హద్దులు నిర్ణయం....
- భూ సమస్యలు లేని గ్రామాలు తయారు చేసేందుకే భూ భారతి చట్టం....
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నమస్తే హైదరాబాద్ :
భూభారతి ద్వారా భూ సమస్యలకి స్థిరమైన పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం చింతలపాలెం మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర పంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం -2025 పై నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని వైఫల్యాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో కమిటీ ద్వారా ప్రజల, మేధావులు, నిపుణులు ద్వారా అభిప్రాయాలు సేకరించి ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి భూ భారతి చట్టం రూపొ%శీ%ధించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం గౌరవ ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా ప్రారంభించి 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం లో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూ భారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు.

గతంలో గ్రామ స్థాయి లో భూ సమస్యలను పరిష్కరించేందుకు వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండే వారని ధరణి చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటం తో ఆ రోజు నుండి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకి రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. భూ భారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రూల్స్ తయారు చేసారని రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు అధికారాలు వికేంద్రికరణ చేస్తూ ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించటం జరుగుతుందని తెలిపారు.పట్టా అమలులో ఏమైనా తప్పులు దొర్లితే సవరణ కి అవకాశం లేకుండా కోర్ట్ ల ద్వారానే పరిష్కరించాలసి ఉండేదని తెలిపారు.రిజిస్ట్రేషన్ ద్వారా లావాదేవీలు జరిపేటప్పుడు

అమ్మినవారి,కొన్నవారి భూ హద్దులు తెలిపేలా మ్యాప్ ని పాస్ పుస్తకం లో ప్రింట్ వస్తుందని తెలిపారు.పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు,సర్వే నెంబర్ లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ నమోదు అయిన భూముల తొలగింపు, కబ్జా లో ఉండి పాత పాస్ పుస్తకం ఉండి ప్రస్తుతం ఆన్ లైన్ లో లేకపోవటం లాంటివి భూ భారతి ద్వారా సమస్యలకి శాశ్వత పరిష్కారం చూపి వారికి భూ హక్కులు కల్పించి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు.

ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణ చేయుటకి సాదాబైనామా ద్వారా 2020 లో దరఖాస్తులు స్వీకరించారు కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు.ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా ధరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్ధీకరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని, అలాగే గతంలో 13 బి సర్టిపికెట్ పొంది సాగు చేస్తున్న రైతులకి పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీ లు వేసి రక్షించటం జరుగుతుందని తెలిపారు.

ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న వారి భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు.వారసత్వం భూములు పట్టా మార్పిడి చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపించుకునే వాళ్లు అని తర్వాత మిగిలిన వారసులు వచ్చి మాకు తెలీయకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే మా పరిధిలో లేదు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు అని కానీ భూ భారతి ద్వారా క్షేత్ర స్థాయి లో విచారణ చేపట్టి వారసులు వివరాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే భూమి పట్టా మార్పిడి జరుగుతుందని అప్పటికి ఏమైనా సమస్య ఏర్పడితే తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచేలా అప్పీల్ వ్యవస్థను భూ భారతిలో పొందుపర్చారని అన్నారు.

భూభారతి అమలు తర్వాత తహసీల్దార్ లకి, ఆర్డీఓ లకి,కలెక్టర్ లకి వారి స్థాయి ని బట్టి అధికరాలు వికేంద్రికరణ చెప్పట్టడం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూ బృందాలు గ్రామాల వారీగా భూ సమస్యలు పరిశీలించి రైతులకి మేలు జరిగేలా పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుందని తెలి పారు.సమావేశం కి వచ్చిన ప్రతి ఒక్కరు భూ భారతి చట్టం గురించి తెలియని ప్రజలకి చెప్పాలని సూచించారు.

అధికారులు భాద్యతగా భావించి రైతులు సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళిక బద్దంగా మానవతకోణంలో కృషి చేసి సూర్యాపేట జిల్లాను భూ సమస్యలు లేని గ్రామాలుగా మార్చాలని సూచించారు.తదుపరి అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి చట్టం రూపొందించారని తెలిపారు. ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు రద్దు కావటం, తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని , ప్రతి చిన్న సమస్యకి సూర్యాపేట వచ్చి పిర్యాదు చేయాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామపాలనాధికారులు రాబోతున్నారని సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. సాధాబైనామా ధరఖాస్తులు చింతలపాలెం లో 2200 పెండింగ్ లో ఉన్నాయని వాటిని భూ భారతి ద్వారా క్రమబద్ధీకరించి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేలా జూనియర్ అసిస్టెంట్ నుండి కలెక్టర్ వరకు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

తదుపరి తహసీల్దార్ సురేందర్ రెడ్డి పిపిటి ద్వారా భూ భారతి చట్టం-2025 ను రైతులకి క్లుప్తంగా సెక్షన్ ల వారీగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు,మండల స్పెషల్ అధికారి శ్రీనివాసరెడ్డి,ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ ముఖ్, పి ఎ సి ఎస్ చైర్మన్లు రంగచారి, కోటిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం నిరంతర పోరాటం



నమస్తే హైదరాబాద్ : గన్నా స్వలాభం లేకుండా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహించేది కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవన్లో వడ్డేపల్లి కోటేష్ అధ్యక్షతన సిపిఐ చిలుకూరు మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా గ్రామ గ్రామాన వీధి వీధినా ఎర్రజెండా ఎగురవేసి మే డే ను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు కర్షకులకు పిలుపునిచ్చారు. మే 6వ తేదీన నారాయణపురం గ్రామంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిలుకూరు మండల మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి మహాసభల విజయవంతం కోసం అన్ని గ్రామాల నాయకత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి మండల మహాసభలో మాజీ శాసనసభ్యులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి పాల్గొంటారని తెలిపారు .ఈ మహాసభలలో మండల నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని తద్వారా మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కృషి చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు షేక్ సాహెబ్ అలీ కాంపాటి వెంకటయ్య చేపూరి కొండలు దొడ్డ వెంకటయ్య రెమిడాల రాజు చిలువేరు ఆంజనేయులు పిల్లుట్ల కనకయ్య దొడ్డ నాగేశ్వరరావు తాళ్లూరి వెంకటయ్య కోటయ్య సాతులూరి అలివేలు సిరాపురపు శ్రీనివాస్ ముక్కా లక్ష్మీనారాయణ వస్రాం నాయక్ మల్లెపంగు సూరిబాబు జిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక ఉపకరణాలు అందించిన ఎమ్మెల్యే.



నమస్తే హైదరాబాద్ :
36 మంది విభిన్నప్రతిభావంతులైన విద్యార్థులకు 18-20 లక్షల రూపాయల విలువ కలిగిన ఉపకరణాలు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి అందించారు. బిక్కవోలు మండలం బలభద్రపురం జడ్పీ హైస్కూల్ లో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల సంబంధించిన "పాఠశాల విద్యా- సమగ్ర శిక్ష" ఆధ్వర్యంలో "భవిత" సెంటర్స్ ద్వారా 36 మంది విభిన్నప్రతిభావంతులైన విద్యార్థులకు 18-20 లక్షల రూపాయల విలువ కలిగిన ఉపకరణాలు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ రోజు అందించారు.
ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల ఎన్ డి ఏ నాయకులు,బలభద్రపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ సభను విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే ప్రవీణ్





నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు మండలంలో రాజధాని అమరావతి పునః ప్రారంభ సభ జయప్రదం చేయాలని కోరుతూ మండల నాయకులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ,నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సభలో నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరిన ఎమ్మెల్యేలు.
సభను జయప్రదం చేయడంతోనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున హామీలు వచ్చి అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఎమ్మెల్యేలు.
భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం జరిగే చారిత్రాత్మక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యేలు

## గృహ శంకుస్థాపన కార్యక్రమం.. టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్

నమస్తే హైదరాబాద్ :
,వలేటీవారి పాలెం మండలం లోని నూకవరం గ్రామం లో నల్లమోతు శ్రీహరి నూతన గృహ శంకుస్థాపన కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ బుధవారం పాల్గొన్నారు.



# సినిమా



## ఈ నటి కష్టాలు తెలిస్తే కన్నీళ్లు ఆగవు..

సినీరంగంలో చాలా మంది నటీనటులు తమ సహజ నటనతో సినీప్రియులను అలరించారు. ముఖ్యంగా తమ యాక్టింగ్, పంచ్ డైలాగ్స్ తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు కొందరు కమెడియన్స్. తెలుగులో కొన్ని వందల చిత్రాల్లో నటించి మెప్పించారు. తమ నటనతో అలరించిన పలువురు హాస్య నటీనటుల జీవితాలు మాత్రం అసలు ఊహించని విధంగా గడిచాయి. అందులో కల్పన రాయ్ ఒకరు. తన యాస, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ తో ఎన్నో గుర్తుండిపోయే పాత్రలలో కనిపించింది. దక్షిణాదిలో దాదాపు 430 సినిమాల్లో నటించి మెప్పించింది. కల్పనా రాయ్ నటించిన జంబలకిడి పంబ, ప్రేమించుకుందాం రా, కలిసుందాం రా వంటి చిత్రాలు ఆమెకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఎప్పుడు తన నటనతో నవ్వించిన కల్పనా రాయ్ జీవితంలో మాత్రం కొండంత విషాదం దాగుంది. మానసిక వేదన, ఆర్థిక కష్టాలతో ఇబ్బందిపడిన ఆమె చివరకు ఆకలితో ప్రాణాలు కోల్పోయింది. 1950లో కాకినాడలో జన్మించిన కల్పనా రాయ్ అసలు పేరు సత్యవతి. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. నీడలేని ఆడది సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆతర్వాత తెలుగులో వందలాది చిత్రాల్లో నటించింది. హాస్యనటిగా, సహాయ నటిగా ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించింది. నటిగానే కాదు.. సాటి మనిషిగా తన తోటివారికి ఎంతో సహాయపడేది. సెట్ లో ఉండే ఉందరికి కడుపు నిండా అన్నం పెట్టేదట. కష్టాల్లో ఉన్నవారికి తనవంతు సాయం చేసేది. కానీ మంచికి రోజులు లేవు అన్నట్లుగా ఆమె సాయం తీసుకున్నవారే మోసం చేసి వెళ్లిపోయారు. పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా ఉన్న కల్పనా రాయ్.. ఓ అమ్మాయిని దత్తత తీసుకుని పెంచుకుంది. కానీ ఆ అమ్మాయి పెద్దయ్యాక ప్రేమించిన వ్యక్తితో వెళ్లిపోయింది. ప్రాణంగా పెంచుకున్న కూతురు వెళ్లిపోవడంతో మానసిక క్షోభకు గురైంది కల్పనా రాయ్. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాలు తగ్గిపోయాయి. దీంతో సంపాదించిన ఆస్తి మొత్తం తగ్గిపోయింది. డబ్బులు లేకపోవడంతో పట్టించుకునేవాళ్లు కరువయ్యారు. ఆర్థిక కష్టాలు చూసింది. ఆమె చనిపోవడానికి ముందు పదిరోజులపాటు తిండిలేక ఆకలితో అలమటించిందట. ఆమె చనిపోయిన తర్వాత చితికి నిప్పు పెట్టడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి వచ్చిందని..అలాంటి పరిస్థితి ఏ ఆర్టిస్టుకు రాకూడదని సీనియర్ నటి జయశ్రీ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆవేదన వ్యక్తం చేసింది.





## ఇవి వారానికి మూడుసార్లయినా సరే తింటే జబ్బులు దరిదాపులకు కూడా రావు



వారానికి ఎన్ని రోజులు ఆకుకూరలు తినాలో మీకు తెలుసా..? శరీరానికి కావలసిన పోషకాలు తీసుకోవాలంటే ఆకుకూరలు తప్పనిసరిగా తినాలి. ఈ కూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆకుకూరల్లో కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. కానీ వాటిలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు బాగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినిస్తాయి. ప్రతి రోజు శరీరం పని చేయడానికి అవసరమైన పోషకాలు ఆకుకూరలతో లభిస్తాయి.చాలా మంది ఆకుకూరలు తినాలంటే చిరాకు పడతారు. రుచి అంతగా నచ్చకపోవచ్చు. కొన్ని కూరల వాసన వల్ల భయపడుతారు. కానీ ఇవన్నీ పట్టించుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ముఖ్యమని గుర్తుంచుకోవాలి.మీకు ఆకుకూరలు నచ్చకపోయినా కనీసం వారానికి కొన్ని రోజులు మీ ఆహారంలో చేర్చుకోవాలి. ఎందుకంటే ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. దీనివల్ల మీరు వ్యాధులకు దూరంగా ఉండగలుగుతారు.ఆకుకూరలు తినడం వల్ల మలబద్ధక సమస్య తగ్గుతుంది. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు సమస్యలు తగ్గుతాయి. రోజూ తినలేకపోయినా వారానికి కొన్ని రోజులు తప్పక తినాలి.వారానికి కనీసం మూడు సార్లు ఆకుకూరలు తినడం మంచిది. ఉదయం లేదా రాత్రి భోజనాల్లో చేర్చుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రక్తహీనత తగ్గుతుంది. ఎముకలు బలపడతాయి. శరీరం సరిగా పనిచేస్తుంది. ఆకుకూరలు తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయి. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండెకు మేలు జరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. చర్మం బాగా మెరుస్తుంది. కేశాలు బలంగా ఉంటాయి. సంతాన సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది.పిల్లలకి చిన్ననాటి నుంచే ఆకుకూరలు తినే అలవాటు పెడితే భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉంటారు. పెద్దవాళ్లుగా పెరిగిన తర్వాత అలవాటు లేకుండా ఉంటే తినడం కష్టం అవుతుంది. అందుకే తల్లిదండ్రులు చిన్నప్పుడే మంచి అలవాట్లు నేర్పాలి. ఆకుకూరలు అన్నంలో కలిపి, పరాటాలో పెట్టి, పప్పుతో కలిపి తినొచ్చు. రుచి బాగా రావాలి అంటే కొద్దిగా నెయ్యి లేదా నూనెతో వేపి తినవచ్చు. ఇలా చేయడం వల్ల పిల్లలు కూడా ఇష్టపడి తింటారు.

## రూ.500 కంటే తక్కువ ధరకే రీఛార్జ్ ప్లాన్స్.. 3 నెలల వ్యాలిడిటీ!



నేటి డిజిటల్ యుగంలో ఫోన్ మనందరికీ ఒక అవసరంగా మారింది. వినియోగదారులు సరసమైన, దీర్ఘకాలిక చెల్లుబాటును ఇచ్చే మొబైల్ ప్లాన్‌ల కోసం చూస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలోని రెండు అతిపెద్ద టెలికాం కంపెనీలు జియో, ఎయిర్‌టెల్ తమ వినియోగదారుల కోసం అనేక రకాల ప్రీపెయిడ్ ప్లాన్‌లను అందిస్తున్నాయి. వీటిలో 84 రోజుల వరకు చెల్లుబాటు తక్కువ ధరతో లభిస్తుంది.చౌకైన 84 రోజుల ప్లాన్‌లు:

పదే పదే రీఛార్జ్ చేసుకునే ఇబ్బందిని నివారించాలనుకునే, తక్కువ ధరకు ఎక్కువ కాలం ఉండే ప్లాన్‌ను కోరుకునే వినియోగదారులకు ఈ ప్లాన్‌లు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ ప్లాన్‌లలో మీరు అపరిమిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. కొన్నింటిలో మీకు పరిమిత డేటా లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు ఎక్కువ కాల్స్ చేసి తక్కువ డేటాను ఉపయోగిస్తే, జియో, ఎయిర్‌టెల్ ఈ ప్లాన్‌లు మీకు ప్రయోజనకరంగా ఉంటాయి. రూ.500 కంటే తక్కువ ధరలో 84 రోజుల పాటు ఉండే జియో, ఎయిర్‌టెల్ ఈ ప్లాన్‌ల జాబితాను చూడండి.ఎయిర్‌టెల్ రూ.489 ప్లాన్500 రూపాయల కంటే తక్కువ ఖరీదు చేసే ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ ధర రూ.489. ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్, 600 %ూమీూ, 6+దీ% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ చెల్లుబాటు 77 రోజులు. ఇది హెలోట్యూన్స్, అపోలో 24 ఎ 7 సబ్‌స్క్రిప్షన్‌ను అందిస్తుంది. దీని కోసం వినియోగదారులు విడిగా ఏం చెల్లించాల్సిన అవసరం లేదు.

జియో రూ.448 ప్లాన్‌జియోలో రూ.448 ప్లాన్. ఈ ప్లాన్ డేటా కోసం కాకుండా కాల్స్, %ూమీూ% కోసం మాత్రమే ఫోన్‌ను ఉపయోగించాలనుకునే వినియోగదారుల కోసం. ఈ ప్లాన్‌లో డేటా అందుబాటులో లేదు. మీకు డేటా అవసరమైతే, మీరు జియో డేటా యాడ్-ఆన్ ప్యాక్‌తో రీఛార్జ్ చేసుకోవచ్చు. ఈ జియో ప్లాన్ 84 రోజుల చెల్లుబాటును ఇస్తుంది. ఈ ప్లాన్‌లో మొత్తం 84 రోజులకు 1000 %ూమీూ%లు అందుబాటులో ఉన్నాయి. దీనితో పాటు, ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది.

ఎయిర్‌టెల్ రూ.469 ప్లాన్: మీరు ఎయిర్‌టెల్ రూ.500 కంటే తక్కువ ధరకు రీఛార్జ్ చేసుకోవాలనుకుంటే, మీ సిమ్‌ను దాదాపు 3 నెలల పాటు యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకుంటే, ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్‌తో పాటు మొత్తం 900 %ూమీూ%లను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో స్పామ్ కాల్, %ూమీూ% హెచ్చరికలు, అపోలో 24/7 సర్కిల్, ఉచిత హెలోట్యూన్‌లు వంటి ప్రయోజనాలు ఉన్నాయి. కానీ ఈ ప్లాన్‌లో డేటా అందుబాటులో లేదు. మీకు డేటా అవసరమైనప్పుడు మీరు విడిగా రీఛార్జ్ చేసుకోవాలి.

## ఇంగ్లండ్ పర్యటనకు 35 మంది ఫిక్స్.. కెప్టెన్‌గా రోహిత్..



ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది.పాటిదార్, నాయర్‌లకు అవకాశం..

బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట. రోహిత్‌పైనే నమ్మకం.. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..